LVPEI
So that all may see
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

# అనుభవం...

మార్చి 2017

## జీవితకాల అంధత్వం ఇకమీదట లేదు





40 ఏళ్ల రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ రాథోడ్ శ్యామ్‌కు కళ్ళకలక వచ్చినప్పుడు యాంటీబయాటిక్ మందుచుక్కలతో తనకు తాను చికిత్స చేసుకోవడానికి ప్రయత్నించాడు. కళ్ళమంట తగ్గడానికి ఆవుపాలు మరియు నెయ్యి మిశ్రమాన్ని వాడారు. కొద్దిరోజులలోనే అతని స్థితి దిగజారిపోయి చూపు పూర్తిగా పోవడమేకాక కళ్లపై ఒక తెల్లని పొర కప్పేసింది. మహారాష్ట్రలోని తన గ్రామం దగ్గర ఒక స్థానిక నేత్ర వైద్యుడిని ఆయన సంప్రదించారు. తన చూపు శాశ్వతంగా పోయిందని డాక్టర్ చెప్పినప్పుడు రాథోడ్ హతాశుడయ్యారు. ఎల్విపిఇఐ పూర్వ టెక్నీషియన్ ఒకరు రాథోడ్‌ను తెలంగాణా ఆదిలాబాద్‌లో ఉన్న ఎల్విపిఇఐ సంస్థ శేషన్న చెన్నావర్ ఐ సెంటర్‌కు తీసుకువెళ్ళమని ఆయన కుటుంబ సభ్యులకు సూచించారు.

కేంద్రంలో పనిచేస్తున్న ఫెల్లో ఆప్తల్మాలజిస్ట్ డా ప్రభాకర్ సింగ్ తెల్ల పొరను పరీక్షించి, అది పాలు, నెయ్యి మిశ్రమం వలన వచ్చిన వాపుగా గుర్తించారు. రాథోడ్ కళ్ళను శుభ్రం చేసి మందులు ఇచ్చారు. కంటిచూపు తిరిగిరావడంతో రాథోడ్ ఎంతో సంతోషంగా “వైద్యరంగంలో ఉండికూడా ఇంటివైద్యం చూపుకి ఎంత హాని చేస్తుందో నేను తెలుసుకోలేకపోయాను. నా గ్రామంలోని ఇతరులలో అవగాహన కలిగిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను” అన్నారు.

## దృష్టి, గౌరవం పునరుద్ధరణ



పశ్చిమ బెంగాల్ నయాగ్రాం నివాసి ప్రతిమా బారిక్ కుడికంటికి జరిగిన శస్త్రచికిత్స విఫలమవడం, రెండవ కంటిలో క్రమేపీ చూపు తగ్గడంవలన భర్తపై పూర్తిగా ఆధారపడవలసి వచ్చింది. వైద్య చికిత్స తమ తాహతుకు మించి ఉండటంతో ఆమె భుబనేశ్వర్‌లోని శ్రీ మిథు తుల్సి ఛత్రాయ్ ప్రాంగణానికి ఎంతో ఆశతో వచ్చింది. అక్కడ ఆమె సమస్యను ‘ఫుకస్ ఎండోథెలియల్ డిస్ట్రోఫీ’గా గుర్తించారు. స్పష్టమైన చూపుకు అవసరమైన ద్రవాలను కార్నియాలో ఉన్న కణాలు స్రవింపలేకపోవడం ఈ వ్యాధి లక్షణం. ఇది సాధారణంగా వృద్ధులను ప్రభావితం చేస్తుంది, స్త్రీలలో కొంత అధికంగా ఉంటుంది.

ఆమె ఎడమకంటికి శుక్ల శస్త్రచికిత్సతో పాటు ఒక కార్నియా మార్పిడి కూడా విజయవంతంగా చేసారు. ఆమె ఎడమకంటి చూపు గణనీయంగా మెరుగుపడింది. “నేను ఎంతో ఆనందంగా ఉన్నాను. ఇప్పుడు నేను గౌరవనీయమైన జీవితాన్ని గడపగలను, కుటుంబానికి సమానంగా తోడ్పడగలను” అన్నారు ప్రతిమా బారిక్.

పేషంట్ కౌన్సిలర్ రుక్మిణి మర్యాదపూర్వక మరియు హార్దిక సేవలపట్ల మేమెంతో ముగ్ధులమయ్యాము. ఆమె మమ్మల్ని ఆహ్వానించి, చాలా శ్రద్ధగా చూసుకున్నారు. ఆమె అన్ని ప్రశంసలకు అర్హురాలు.

అఖ్తర్ సుల్తానా